# తపస్వి - క్రీడా / సినిమా

తెలుగు దినపత్రిక

SPORTS CINEMA LIFE ALWAYS AHEAD

గురువారం 17 సెప్టెంబర్ 2026 | ( టీ మీడియా అనుబంధం ) | www.tmedia.net.in


# ఆసియా క్రీడలపై జిమ్నాస్ట్ ప్రణతీ గురి

**భువనేశ్వర్:** ప్రతిష్ఠాత్మక ఆసియా క్రీడలకు సమయం దగ్గర పడుతోంది. ఈ మెగా ఈవెంట్ కోసం భారత స్టార్ జిమ్నాస్ట్ ప్రణతి నాయక భువనేశ్వర్‌లోని ఒడిశా ఏఎంఎన్ఎస్ ఇండియా జిమ్నాస్టిక్స్ హైపర్‌ఫార్మెన్స్ సెంటర్‌లో ముమ్మరంగా సాధన చేస్తోంది. ఆసియా గేమ్స్ కోసం ఎంపికైన ఏకైక ఇండియన్ జిమ్నాస్ట్ ప్రణతి మాత్రమే. ఆమె ఆర్టిస్టిక్ జిమ్నాస్టిక్స్‌లో విమెన్స్ వాల్ట్స్, విమెన్స్ ఆల్-అరౌండ్ విభాగాల్లో పోటీ పడనుంది. ఉజ్బెకిస్థాన్ వరల్ ఛాలెంజ్ కప్ 2026లో విమెన్స్ వాల్ట్‌లో రజత పతకం సహా ఆమె కనబరచిన పలు ప్రదర్శనలతో ఆసియా క్రీడలకు ఎంపికైంది.




- ✓ విమెన్స్ వాల్ట్‌లో పోటీ
- ✓ విమెన్స్ ఆల్-అరౌండ్ విభాగంలో పోటీ
- ✓ ఉజ్బెకిస్థాన్ వరల్ ఛాలెంజ్ కప్‌లో రజత పతకం
- ✓ ఆసియా క్రీడల్లో భారత ఆశలు

భారత క్రీడలకు ప్రణతీ కొత్త ఆశాకిరణం

## టీమిండియా సరికొత్త రికార్డు




**ఢిల్లీ:** ఢిల్లీ వేదికగా ఆఫ్ఘనిస్థాన్‌తో జరిగిన రెండో టీ20 మ్యాచ్‌లో టీమిండియా అద్భుత ప్రదర్శనతో విజృంభించింది. మూడు మ్యాచ్‌ల ఈ సిరీస్‌ను చిక్కించిన భారత 2-0 తేడాతో సొంతం చేసుకుంది. ఈ మ్యాచ్‌లో స్టార్ బ్యాటర్ సంజు సామ్సన్ అద్భుతమైన హాఫ్ సెంచరీతో తిరిగి ఫామ్‌లోకి రాగా, స్టార్ ఆల్ రౌండర్ నితీశ్ కుమార్ రెడ్డి తన అద్భుతమైన బౌలింగ్‌తో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును కైవసం చేసుకున్నారు. కొత్త కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ కెప్టెన్సీలో భారత్ వరుసగా రెండో సిరీస్‌ను కైవసం చేసుకుని జోరుమీదుంది.

**భారత్ 2-0తో సిరీస్ కైవసం**

## పాకిస్థాన్ మాజీ ప్రధాని ఆరోగ్యంపై ఆందోళన..



పాకిస్థాన్ మాజీ ప్రధాని, దిగ్గజ క్రికెటర్ ఇమ్రాన్ ఖాన్ ఆరోగ్యం, ఆయనకు అందుతున్న వైద్య చికిత్సపై ప్రపంచవ్యాప్తంగా ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. తాజాగా ఆస్ట్రేలియా క్రికెట్ జట్టుకు ప్రాతినిధ్యం వహించిన ఏడుగురు మాజీ కెప్టెన్లు ఆ దేశ విదేశాంగ మంత్రి పెని వోంగ్‌కు ఒక లేఖ రాశారు. గత మూడేళ్లకు పైగా జైలు శిక్ష అనుభవిస్తున్న ఇమ్రాన్ ఖాన్ ఆరోగ్య పరిస్థితిపై పాకిస్థాన్ ప్రభుత్వంతో ఆస్ట్రేలియా ప్రభుత్వం చర్చలు జరపాలని వారు ఆ లేఖ ద్వారా గట్టిగా కోరారు.

## ఆసియా గేమ్స్ కోసం 702 కోట్లు ఖర్చు




**ఢిల్లీ:** ఆసియా క్రీడలో క్రీడాకారుల నుంచి అత్యుత్తమ ప్రదర్శన ఆశిస్తున్న భారత్.. ఈ గేమ్స్‌లో అథ్లెట్ల సన్నాహకం నిమిత్తం వారిపై రూ. 702 కోట్లను వెచ్చించింది. మూడేండ్లుగా ఆటగాళ్లకు శిక్షణ, కోచ్‌ల నియామకం, వారికి అవసరమైన పరికరాలు, వసతుల కల్పిన వంటి వాటిపై ఈ ఖర్చు చేసినట్లు 'టాప్స్' సీఈవో ఎన్ఎస్ జోహాల్ తెలిపాడు.

**భారత అథ్లెట్లకు బలమైన సన్నాహకం**

## అనకాపల్లి' వచ్చేది అప్పుడే




ప్రేక్షకుల ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'అనకాపల్లి' సినిమా విడుదల తేదీ ఖరారైంది. తాజా సమాచారం ప్రకారం, చిత్రం అక్టోబర్ చివరి వారం లేదా నవంబర్ ప్రారంభంలో ప్రేక్షకుల ముందుకు రానుంది. త్వరలో అధికారిక ప్రకటన రానుంది.

## సూర్య జ్యోతిక 'మళ్లీ పెళ్లి'



తమ మధ్య ప్రేమ, అనుబంధం ఎప్పుడూ కొత్తగానే ఉంటుందని నిరూపిస్తూ సూర్య – జ్యోతిక మరోసారి వార్తల్లో నిలిచారు. వివాహ వార్షికోత్సవం సందర్భంగా ఇద్దరూ 'మళ్లీ పెళ్లి' చేసుకున్నట్లు సామాజిక మాధ్యమాల్లో ఫోటోలు, వీడియోలు వైరల్ అవుతున్నాయి. అభిమానులు వారి జంటపై ప్రేమ కురిపిస్తున్నారు.